క్లుప్తంగా

ఆంజనేయస్వామికి విశేష పూజలు



విశేషాలంకరణలో ఆంజనేయస్వామి

పొదలకూరు : పట్టణంలోని మారుతీనగర్‌లో ఉన్న వీర అభయాంజనేయస్వామికి అర్చకులు మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం ఆకుపూజ, అభిషేకాలు, పూజలు, సాయంత్రం స్వామివారికి పల్లకిసేవ గావించారు.

వసతి గృహాల్లో దోమల మందు పిచికారీ



పొదలకూరు : పట్టణంలోని సచివాలయం బిట్-3 పరిధిలో ఉన్న వసతి గృహాల్లో పొదలకూరు కో-లొకేటెడ్ పీహెచ్‌సీ డాక్టర్ కిరణ్ రిషిత ఆధ్వర్యంలో మంగళవారం దోమల నివారణ మందును పిచికారీ చేశారు. డెంగీ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యా, మెదడు వాపు వంటి వ్యాధులు దోమల ద్వారా సంక్రమిస్తాయని ఈ సందర్భంగా డాక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు మస్తాన్‌బీ, సహాయకులు కామాక్షమ్మ, వెంకటేశ్వర్లు, అరుణ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఘన సన్మానం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఎస్పీడీసీఎల్ తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న నెల్లూరుకు చెందిన విజయ్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ క్రమంలో ఈఈ సోమశేఖర్‌రెడ్డి, డీఈఈ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ శివ ఆయనకు పుష్పగుచ్ఛాలను అందజేసి సత్కరించారు.

సోమిరెడ్డిని సాగనంపేందుకు ప్రజలు సిద్ధం



వైఎస్సార్‌సీపీలో చేరిన వరకవిపూడి నేతలతో మంత్రి కాకాణి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

తోటపల్లిగూడూరు : అల్లీపురంరెడ్డి 'సోమిరెడ్డి'ని సర్వేపల్లి నుంచి శాశ్వతంగా సాగనంపేందుకు ప్రజలు సిద్ధం కావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని వరకవిపూడి పంచాయతీకి చెందిన 25 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఇసనాక రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కాకాణి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వ్యవసాయ శాఖ మంత్రిగా ధాన్యం వ్యాపారుల దగ్గర రూ.50 కోట్ల ముడుపులు మింగి రైతులను నష్టపరిచి సోమిరెడ్డి రైతు ద్రోహిగా మిగిలాడన్నారు. నీరు-చెట్టు, రైతు రథం పథకాల్లో అంతులేని అవినీతికి పాల్పడ్డ సోమిరెడ్డిని ఐదోసారి ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయని సోమిరెడ్డి గ్రామాల్లో తిరగలేక ఉనికి కాపాడుకునేందుకు టీడీపీ వాళ్లకే మళ్లీ కండువాలు వేస్తూ చేరికల డ్రామాలతో చందాల దండుకుంటూ కాలయాపన చేస్తున్నాడన్నారు. సర్వేపల్లిలో వైఎస్సార్‌సీపీ తరఫున తనకు 50 వేలకు పైగా మెజారిటీ తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన తోటపల్లిగూడూరు పంచాయతీ నాయకులు

తోటపల్లిగూడూరులో..

తోటపల్లిగూడూరు పంచాయతీకి చెందిన 30 టీడీపీ కుటుంబాలు సోమవారం రాత్రి మంత్రి కాకాణి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. రెండు రోజుల క్రితమే వీరు టీడీపీలో చేరి 24 గంటలు గడవకముందే సోమిరెడ్డి చేష్టలు నచ్చక వైఎస్సార్‌సీపీ గూటికి చేరుకున్నారు. కార్యక్రమంలో నెల్లూరు ఏఎంసీ డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యంగౌడ్, మన్నెం చిరంజీవులగౌడ్, మలిశెట్టి చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నమ్మకద్రోహులకు ప్రజలే బుద్ధి చెప్పాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

విడవలూరు : ఐదేళ్లు వైఎస్సార్‌సీపీలో ఉండి అధికారం అనుభవించి.. ప్రస్తుతం పార్టీ మారిన నమ్మకద్రోహులకు ప్రజలే ఓటుతో బుద్ధి చెప్పాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఊటుకూరు, కంచరపాళెం, పల్లెపాళెం గ్రామాల్లో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రసన్నకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ తమ అభిమాన నేతకు ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఊటుకూరు పంచాయతీకి ఐదేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రూ.40.20 కోట్ల సాయం అందినట్లు వివరించారు. ప్రస్తుతం నమ్మకద్రోహులు పార్టీని వీడారని, నిజమైన జగన్‌మోహన్‌రెడ్డి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడుతున్నారని తెలియజేశారు. ప్రతి కార్యకర్తను తాను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా 2024లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పొన్నాల కృష్ణారెడ్డి, తిక్కవరపు జనార్ధన్‌రెడ్డి, కాపులు వెంకటేశ్వర్లు, రామూర్తి, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్‌ఎస్‌ను అందుబాటులో ఉంచాలి



కొడవలూరు పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డాక్టర్ దయాకర్

కొడవలూరు : ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో పీహెచ్‌సీలో తగినన్ని ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల నిల్వలు ఉంచాలని ఫ్యామిలీ డాక్టర్ జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ దయాకర్ సూచించారు. కొడవలూరు పీహెచ్‌సీని మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను ఉపకేంద్రాల్లో సైతం అందుబాటులో ఉంచాలన్నారు. ఎండల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్ర సిబ్బంది ద్వారా గ్రామాల్లో అవగాహన కలిగించాలని చెప్పారు. ఆయా తేదీల్లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారా.. అని ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రోగ్రామింగ్ ఆఫీసర్ వెంట వైద్యాధికారి జి.బాలచంద్రబాబు, సీహెచ్‌ఓ టి.సోమశేఖర్, హెచ్‌ఏ షఫీఉద్దీన్, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఈదగాలిలో మంత్రి ఎన్నికల ప్రచారం నేడు

వెంకటాచలం : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండలంలోని ఈదగాలి గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం చేస్తారని ఎంపీటీసీ సభ్యుడు వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి మంగళవారం తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు ఈదగాలిలో, రాత్రి ఏడు గంటలకు తాటిపర్తిపాళెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

జగనన్న గెలుపే లక్ష్యంగా..



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

విడవలూరు : జగనన్న గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని రామతీర్థం పంచాయతీ రామలింగాపురం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్యే ప్రసన్న సమక్షంలో మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తులతో వచ్చినా ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉన్నారని వెల్లడించారు. అందరూ సమష్టిగా పార్టీ గెలుపు కోసం పనిచేసి అత్యధిక మెజారిటీ తీసుకోరావాలని కోరారు.

ఆరుతడి పంటలను సాగు చేయాలి



మాట్లాడుతున్న ఏడీఏ మారుతీదేవి

పొదలకూరు : నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో రైతులు ఆరుతడి పంటల సాగు చేయాలని రైతుశిక్షణ కేంద్రం నెల్లూరు ఏడీఏ సి.మారుతీదేవి సూచించారు. మండలంలోని పొదలకూరు, మరుపూరు, ఇనుకుర్తి, బిరదవోలు గ్రామాల్లో రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సీజన్‌లో బోర్ల కింద వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు. మొక్కజొన్న, సజ్జ, వేరుశనగ, నువ్వు, పెసర, మినుము పంటలను సాగు చేసుకుంటే ఫలసాయం అందుతుందన్నారు. ఈ పంటలకు వరి కంటే ఆరురెట్లు తక్కువ నీటి అవసరం ఉంటుందన్నారు. ఈ సమావేశాల్లో ఏఓలు యు.గీతాకుమారి, శైలజా, చక్రవర్తి, ఈఏఓ వై.నాయక్, వీఏఏ చందశ్రీ, గోవర్ధన్, సాయిగణేష్, శివ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రసన్న ప్రచారం నేడు

ఇందుకూరుపేట : కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి బుధవారం మండలంలోని కొమరిక, నరసాపురం, సోమరాజుపల్లి, కొరుటూరు, రాముడుపాళెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారని వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి, కార్యక్రమ విజయవంతానికి కృషి చేయాలని కోరారు.

గ్రామాల్లో వైఎస్సార్‌సీపీకి బ్రహ్మరథం



తాటిపర్తిలో మంత్రి కాకాణిపై తమ అభిమానం చూపుతున్న యువకులు

పొదలకూరు : గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ సర్వేపల్లి అభ్యర్థి, మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ నేపథ్యంలో తోడేరు పంచాయతీ ఎస్సీకాలనీ, రత్నగిరి, శాంతినగర్, మహ్మదాపురం, తాటిపర్తి, నల్లపాళెం, ఆనాటికండ్రిక, వరదాపురం గ్రామాల్లో మంగళవారం మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండుటెండలో సైతం గ్రామస్తులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. గ్రామాల్లో మంత్రి చేసిన అభివృద్ధి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, సచివాలయ, వలంటీర్ల వ్యవస్థపై జనాలకు పెరిగిన నమ్మకం స్పష్టంగా కనిపిస్తోంది. ఫలితంగా బాణసంచా, మేళతాళాలే కాక గుర్రాలు, పండరి భజనలతో ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ గజమాలను మంత్రికి వేసి అభిమానం చాటుకున్నారు. యువకులు మంత్రిని భుజాలపై ఎత్తుకుని అభిమానాన్ని ప్రదర్శించారు. ఇంత పెద్ద ఎత్తున ప్రజాస్పందన వస్తుండడంపై ప్రతిపక్ష నేతల్లో వణుకు మొదలైనట్లు మంత్రి కాకాణి ఈ సందర్భంగా వెల్లడించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజల్లో విశేషాదరణ లభించిందని పేర్కొన్నారు. ప్రచారంలో ఎంపీపీ కె.సుబ్బరాయుడు, సర్పంచ్‌లు పెంచలమ్మ, ప్రత్యూష, ఎంపీటీసీ సుగుణ, నాయకులు పి.అశోక్‌కుమార్‌రెడ్డి, బి.మాలకొండారెడ్డి, సర్పంచ్ ఆదిలక్ష్మి, నాయకులు నారాయణరెడ్డి, సీహెచ్ శ్రీహరి, నంది శ్రీనివాసులురెడ్డి, పి.శ్రీనివాసులురెడ్డి, డి.మురళీకృష్ణారెడ్డి, డి.శ్రీనివాసులురెడ్డి, అచ్చాల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ శాతాన్ని పెంచేలా చర్యలు



మాట్లాడుతున్న నితిన్‌సింగ్ బదారియా

నెల్లూరు(బారకాసు): రానున్న ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేలా చర్యలు చేపడుతున్నామని నెల్లూరు సిటీ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకుడు నితిన్‌సింగ్ బదారియా పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులతో సమావేశాన్ని నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ భవనంలో ఆర్వో వికాస్ మర్మత్ నేతృత్వంలో మంగళవారం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి హ్యాండ్‌బుక్, ఐడీ కార్డులు, ఎలక్షన్ మెటీరియల్‌ను అభ్యర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా నితిన్‌సింగ్ మాట్లాడారు. ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి సమస్యనైనా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం వికాస్ మర్మత్ మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సమర్థంగా నిర్వహించేలా అన్ని చర్యలను చేపడుతున్నామని వెల్లడించారు.

3 నుంచి హోమ్ ఓటింగ్



మాట్లాడుతున్న వికాస్ మర్మత్

నెల్లూరు(బారకాసు): హోమ్ ఓటింగ్‌ను 3వ తేదీ నుంచి ఈ నెల ఏడో తేదీ వరకు నిర్వహించనున్నామని, ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలని నెల్లూరు సిటీ నియోజకవర్గ ఆర్వో వికాస్ మర్మత్ పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఎన్నికల సెక్టార్ అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సిటీ పరిధిలో 160 మంది ఓటర్లు హోమ్ ఓటింగ్ ప్రక్రియలో పాల్గొననున్నారని తెలిపారు. ప్రక్రియ నిర్వహణకు అవసరమైన రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని సూచించారు. ఐదుగురు ఎన్నికల అధికారులకు సెక్టార్ల వారీగా బాధ్యతలను అప్పగించామని వివరించారు.

వీఆర్వో వైద్యానికి సహకరించాలి



పరామర్శిస్తున్న ఏపీజీఈఎఫ్ నేతలు

నెల్లూరు(అర్బన్): రోడ్డు ప్రమాదంలో గాయపడి అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏడో వార్డు సచివాలయ వీఆర్వో సుమంత్‌కుమార్ వైద్యానికి ఉన్నతాధికారులు సహకరించాలని ఏపీజీఈఎఫ్ జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్‌రావు, జనరల్ సెక్రటరీ దేవిరెడ్డి రమణారెడ్డి కోరారు. ఆస్పత్రిలోని ఐసీయూలో చికిత్స పొందుతున్న సుమంత్‌కుమార్‌ను మంగళవారం పరామర్శించిన అనంతరం ఏపీజీఈఎఫ్ నేతలు మాట్లాడారు. సుమంత్ కుమార్ తండ్రి మరణించగా, తల్లి అనారోగ్యంతో బాధపడుతున్నారని చెప్పారు. చెల్లెలు మాత్రమే ఆస్పత్రిలో ఉన్నారని తెలిపారు. బిల్లులు భారీగా అయ్యాయని, ఉన్నతాధికారులు స్పందించి సాయం అందించాలని కోరారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరీష్‌రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అధ్యక్షుడు సతీష్‌కుమార్‌రెడ్డి, ఏపీజీఈఎఫ్ నేతలు బాలు, మల్లికార్జున, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి అండగా నిలవాలి



వెంకటాచలం : తిక్కవరప్పాడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పొదలకూరు : కేఆర్‌ఆర్ నగర్‌లో..

వెంకటాచలం : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని, అమలైన సంక్షేమ పథకాలను చూసి ఎన్నికల్లో సీఎం జగన్‌కు ప్రజలు అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మండలంలోని తిక్కవరప్పాడు పంచాయతీలో స్థానిక నాయకులు మంగళవారం ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు జగనన్న ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కరోనా కష్టకాలంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రజలకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తుచేశారు. గ్రామంలో మట్టిరోడ్డు కనిపించకుండా సిమెంట్ రోడ్లు, సైడు కాలువలు నిర్మించారని తెలియజేశారు. గతంలో ఎవరికీ సాధ్యంకాని విధంగా అభివృద్ధి పనులు మంత్రి కాకాణి చేయించారని, ఎన్నికల్లో నిండు మనస్సుతో అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ రోడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నలగర్ల భారతి, సర్పంచ్ చిరంజీవి, వైఎస్సార్‌సీపీ నాయకులు నలగర్ల నరసింహారావు, మంచు వెంకటేశ్వర్లు నాయుడు, ఎన్.రంగయ్య, ఎన్.వెంకటరమణయ్య, మందల శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

కాకాణిని ఆశీర్వదించండి

మనుబోలు : గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా అన్నిరకాలుగా గ్రామాలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని, మరోసారి సర్వేపల్లి శాసనసభ్యుడిగా కాకాణిని ఆశీర్వదించి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మనుబోలు, జట్లకొండూరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కాకాణి నిరంతరం ప్రజల్లో ఉంటూ ఇంటి పెద్ద బిడ్డలా వారి అవసరాలను గుర్తించి సేవలందిస్తున్నాడన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ప్రజలకు అండగా ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, ముంగర రవీంధర్‌రెడ్డి, ఆవుల తులసీరాం, చలగల దయాకర్, చల్లా నవకోటి, గిద్దంటి రమణయ్య, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, కోసూరు కోటేశ్వరగౌడ్, దుగ్గన వేణుగోపాల్, పార్థు, కిశోర్‌నాయుడు, గిరి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణపట్నంలో..

ముత్తుకూరు : మండలంలోని కృష్ణపట్నంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత మంగళవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి తన తండ్రిని గెలిపించాల్సిందిగా కోరారు. వృద్ధులను పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

పట్టణ పరిధిలో..

పొదలకూరు : వైఎస్సార్‌సీపీ ఆర్యవైశ్య నాయకులు మంగళవారం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి మద్దతు ప్రకటించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఆదూరు వెంకటసుబ్బయ్య, ఆకులూరు హేమంత్‌కుమార్, అమరా భగవాన్, తన్నీరు చందు, సుందరాజా, సుజిత్, శ్రీనివాసులు, భాస్కర్, దామిశెట్టి శ్రీరాములు, రామారావు, కాకుమాని నారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.

కేఆర్‌ఆర్ నగర్‌లో..

పట్టణంలోని కేఆర్‌ఆర్ నగర్‌లో మంత్రి కాకాణి బావ దేవిరెడ్డి రాఘవరెడ్డి, వాకాటి ద్వారకానాథ్ రెడ్డి మంగళవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాకాణిని గెలిపించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నిర్మలమ్మ, ఎంపీటీసీ ఎస్‌కే షాకీరాబేగం, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, నాయకులు అంజాద్, ఎం.శేఖర్ బాబు, ఎం.శివశంకర్, కాలంశెట్టి పెంచలయ్య, సోమా భాస్కర్, భారతమ్మ, తుమ్మల శ్రీనివాసులు, మూర్తి, జిలానీ, ఆనంద్‌రావు, వేమారెడ్డి, వాసు తదితరులు పాల్గొన్నారు.

జనరంజక పాలనను ఆదరించండి

ఇందుకూరుపేట : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న జనరంజక పాలనను ప్రజలు ఆదరించాలని వైఎస్సార్‌సీపీ కోవూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నేత భీమవరపు వెంకటకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

కాకాణిని గెలిపించండి

తోటపల్లిగూడూరు : సర్వేపల్లి అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్ అభ్యర్థించారు. మండలంలోని ఇస్కపాళెం పంచాయతీలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఎంబేటి శేషమ్మ, నెల్లూరు ఏఎంసీ డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, మాజీ జెడ్పీటీసీ మన్నెం చిరంజీవులగౌడ్, స్థానిక ఎంపీటీసీ శీనయ్య, నాయకులు తిరుపతి, చంద్రశేఖర్‌గౌడ్, మణి, సంధ్యారాణి, లత, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.



ముత్తుకూరు : వృద్ధురాలిని పలకరిస్తున్న పూజిత



పొదలకూరు : ప్రచారం చేస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు



మనుబోలులో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న నాయకులు



మనుబోలు : జట్లకొండూరులో..



తోటపల్లిగూడూరు : ఇస్కపాళెం పంచాయతీలో..